

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 216 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం, 06, జులై 2026 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ఎక్సైజ్ శాఖలో..
# ఇదెక్కడి రాజ్యం!






**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్ర ఆబ్కారి వ్యవస్థతో అస్తవ్యస్తంగా సాగిన ఉన్నత స్థాయి పోస్టింగ్ల పట్ల రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన అనుమానాలను వ్యక్తపరిచారు.జీవో నెంబర్ 372 ప్రకారం జరిగిన పదోన్నతుల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున చక్రం తిప్పిన ఒక రిటైర్డ్ అధికారి అనధికార ఓఎస్డి హోదాలో తన ప్రతాపం చూపించి తనకు అనుకూలమైన అధికార వర్గానికి చూడ చక్కని పోస్టింగులను కట్టబెట్టడానికి తీవ్ర ప్రయత్నం చేసి సఫలీకృతులైనారని ఆబ్కారి శాఖలో మిగతాధికారులు ఆందోళన చెందుతున్నట్లుగా తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖపై ప్రజలకు ప్రత్యేకమైన దృష్టి ఉందని గ్రామస్థాయి నుండి మొదలుకొని మండల స్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయిలో మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు బెల్ట్ షాపులు అయితేనేమి,బార్ షాపులు అయితేనేమి,బ్రాందీ షాపులు అయితేనేమి,డాబాలు అయితే నేమి,లిక్కర్ గోదాములు అయితేనేమి విచ్చలవిడిగా లిక్కర్ దందాను కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే క్రమంలో ప్రజల ప్రాణాలతో చలగాటాలాడుతున్నారని 12

- మిగతా 2లో..




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ఆబ్కారిలో..
## అదిరిపోతున్న అవినీతి

అవినీతి సామ్రాజ్యం అదరహో..

పైరవీలతో పోస్టింగులు

సంచులమూటల సమర్పణరులకు చక్కటి పోస్టింగులు

అనధికార హోదాలో చక్రం తిప్పుతున్న ఓఎస్డి ఎవరు

పదవి విరమణ పొందిన ఓఎస్డి ఆప్కారి వ్యవస్థను పాడు చేస్తున్నాడా !

లిక్కర్ దందా రాజ్యమేలడానికి పెద్ద సార్లే కారణమా

పోస్టింగుల్లో పలుకుబడి ఉన్నోళ్లదే రాజ్యమా

సామాజిక న్యాయాన్ని పూర్తిగా విస్మరించారు

ఆదాయం ముఖ్యమా ఆబ్కారీ వ్యవస్థ పటిష్టత ముఖ్యమా

పదోన్నతుల్లో అనుకూల వర్గాలకు పెద్దపీట.?

పోస్టింగ్లలో, పదోన్నతులలో ఏకపక్ష వర్గానికే పూర్తి న్యాయమా.!

డాక్టర్ బరిగెల శివ



## సీకేఎం కళాశాలలో కొత్త ప్రిన్సిపాల్‌కు తొలి పరీక్ష..!

పెండింగ్ ఆరోపణలపై ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య నిర్ణయం ఏమిటి..?


'రియల్ ' శ్రీనివాసు పై వస్తున్న అభియోగాలను నివృత్తి చేస్తాడా?

పెండింగ్ ఆరోపణలపై సిట్ విచారణ చేపడతారా?

కళాశాలలో పారదర్శక పరిపాలనకు శ్రీకారం చుడతారా?

విద్యార్థి సంఘాల దృష్టి కొత్త ప్రిన్సిపల్ పైన

5




## ప్రజల వద్దకే ప్రభుత్వం.. ములుగులో ప్రత్యేక ప్రజాదర్బార్ విజయవంతం

మంత్రి సీతక్క ఆలోచనతో గ్రామాల్లోనే సమస్యల పరిష్కారం

తెలంగాణకు ఆదర్శంగా నిలిచిన ములుగు మోడల్



2

## భువనగిరి గడ్డపై తెలంగాణ రాజ్యాధికార సమరభేరి

బీసీలకు రాజ్యాధికారమే

లక్ష్యమని తీన్మార్ మల్లన్న ప్రకటన

భూ సంస్కరణలు, రాజకీయ మార్పుపై కీలక వ్యాఖ్యలు



2

## కుక్కలు చింపిన "ఇస్తారా"కుల బతుకు

పేద విద్యార్థులు సొమ్మును మింగేసి దర్జాగా తిరుగుతున్నారు

హాస్టల్స్ ను భ్రష్టు పట్టించి దివాలా తీయించారు

వీసీ పేరు చెప్పుకొని తెగ బిల్డప్ చేస్తున్నారు

దొంగ నెంబర్లతో జర్నలిజం అవతారం ఎత్తుతున్నారు

కాలం అన్ని గమనిస్తుంది పుట్టగతులు లేకుండా పోతారు

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కుక్కలు చింపిన "ఇస్తారా"కుల బతుకు

## పేద విద్యార్థులు సొమ్మును మింగేసి దర్జాగా తిరుగుతున్నారు

## హాస్టల్స్ ను భ్రష్టు పట్టించి దివాలా తీయించారు

## వీసీ పేరు చెప్పుకొని తెగ బిల్డప్ చేస్తున్నారు

## దొంగ నెంబర్లతో జర్నలిజం అవతారం ఎత్తుతున్నారు

## కాలం అన్ని గమనిస్తుంది పుట్టగతులు లేకుండా పోతారు

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో అవినీతికి పాల్పడిన ఒకరిద్దరు అధికారులు వీసీ పేరు చెప్పుకొని తెగ బిల్డప్ చేస్తున్నారని పెద్ద ఎత్తున దుమారం రేగుతుంది.హాస్టల్స్ లోని పేద విద్యార్థుల సొమ్మును మింగేసి ఏమీ ఎరగనట్లు నిజాయితీపరుల్లా తెగ బిల్డప్పులు చేస్తున్నారని విద్యార్థి ఉద్యమకారులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.పలు కేసులలో ప్రధాన నిందితులు యూనివర్సిటీలోని అధికార పదవులలో కొనసాగుతూ మరింత అవినీతికి పాల్పడుతున్నట్లు వాళ్లు నిర్వహిస్తున్న అధికార దుర్వినియోగ విధులు స్పష్టం చేస్తున్నాయని యూనివర్సిటీ సమాజం భావిస్తుండగా అధికార పదవుల కోసం కుక్కలు చింపిన ఇస్తారాకుల్లాగా పరిపాలన భవనం చుట్టూ తిరుగుతూ అధికారం లేకపోతే బ్రతకలేమనే భ్రమల్లో జీవిస్తూ ఉండడం అలాంటి అధికారుల జీవితం పట్ల విశ్వవిద్యాలయంలోనే కాకుండా బయట కూడా బాహ్య సమాజం దుమ్మెత్తి పోసే స్థితికి అలాంటి వ్యక్తుల ఆగడాలు చెలరేగిపోతున్నాయని స్పష్టత వస్తుంది.అవినీతికి పాల్పడడం ఒకెత్తైతే,అవినీతికి పాల్పడి వాటి ఆధారాలు లేకుండా చేసుకోవడం అధికార దుర్వినియోగంలోని ప్రత్యేకతగా భావించాల్సి ఉంటుంది.కాకతీయ విశ్వవిద్యాలయంలో మహిళలను వేధించే వ్యక్తులపై చెప్పుల దండతో దేహశుద్ధి చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.అతి త్వరలో ఒకరిద్దరు వ్యక్తులు ఇంటర్నేషనల్ స్థాయిలో క్రిమినల్ పనులకు పాల్పడిన విధానాలు ఆధారాలతో సహా బయటికి రాబోతున్నాయని అవన్నీ కేయూ ఉన్నత అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యూజీసి, ఎనిమల్ ఎథికళ్ బోర్డ్ ఆఫ్ ఇండియా,ఎనిమల్ ఎథికల్ బోర్డు అఫ్ తెలంగాణ,చాలా స్పష్టంగా పసిగట్టబోతు క్రిమినల్ చీటింగ్ అంతర్జాతీయ నేరంతో కూడిన శిక్షలు విధించబోయే ఆస్కారం ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘాలు హెచ్చరించడమైనది.కేయూలో అసాంఘిక శక్తులుగా చలామణి అవుతూ అసలు రూపాలను బయటపెట్టుకుంటున్న వ్యక్తుల బాగోతాలు వాళ్ళు ఉపయోగిస్తున్న దొంగ ఫోన్ నెంబర్లు త్వరలో బయటపడబోతున్నాయంటూ విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నారు. దొంగ పరిశోధనలో దొరతనం..... దొరికితే దొంగ దొరక్కపోతే దొర. **అతి త్వరలో...**

# ప్రజల వద్దకే ప్రభుత్వం... ములుగులో ప్రత్యేక ప్రజాదర్బార్ విజయవంతం

**మంత్రి సీతక్క ఆలోచనతో గ్రామాల్లోనే సమస్యల పరిష్కారం**

**తెలంగాణకు ఆదర్శంగా నిలిచిన ములుగు మోడల్**


**ములుగు, 5 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో ములుగు జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆలోచనతో తెలంగాణలోనే తొలిసారిగా ఈ వినూత్న కార్యక్రమాన్ని ములుగు జిల్లాలో అమలు చేశారు. అడవులు, గిరిజన తండాలు అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాలకు పలుమార్లు వెళ్లాల్సి వస్తోందని గుర్తించిన మంత్రి సీతక్క, గ్రామాల్లోనే ప్రత్యేక ప్రజాదర్బార్ నిర్వహించేలా చర్యలు చేపట్టారు. దీంతో ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది. ఈ కార్యక్రమం కింద వెంకటాపురం, మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, ములుగు, తాడ్వాయి, వెంకటాపూర్, మల్లంపల్లి మండలాల పరిధిలోని మొత్తం 63 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమాల్లో మంత్రి సీతక్కతో పాటు అప్పటి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ప్రస్తుత జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు, తాగునీటి సౌకర్యం, అంతర్గత రహదారులు, విద్యుత్, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై పెద్ద సంఖ్యలో అర్జీలు అందాయి. ప్రతి దరఖాస్తును నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపిస్తూ, సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ప్రతి వినతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రత్యేక ప్రజాదర్బార్ ద్వారా మహిళల జీవనోపాధికి కూడా ఊతం లభించింది. ములుగు మండలం రాయినిగూడెం, మంగపేట మండలాలకు చెందిన మహిళలు ఉపాధి కల్పించాలని చేసిన విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి సీతక్క, రోటరీ క్లబ్ సహకారంతో కేవలం 48 గంటల్లోనే 25 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేయించారు. ప్రస్తుతం వారు స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకెళ్లి గ్రామ స్థాయిలోనే సమస్యలను నమోదు చేసి పరిష్కరించే ఈ వినూత్న ప్రజాదర్బార్ విధానం ప్రజా పాలనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని అధికారులు పేర్కొంటున్నారు. ములుగు జిల్లాలో విజయవంతమైన ఈ మోడల్ రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది.




# ఎక్సైజ్ శాఖలో ఇదెక్కడి రాజ్యం

మొదటి పేజీ తరువాయి



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Public Services – Prohibition & Excise Department – Adhoc Panel of Joint Commissioners (JCs) of Prohibition & Excise fit for promotion to the post of Additional Commissioner of Prohibition & Excise, Revenue (Excise) Department for the panel year 2025-26 – Departmental Promotion Committee (DPC) recommendations – Approved – Orders – Issued.

REVENUE (EXCISE-I) DEPARTMENT

G.O.Ms.No:06, Dated:05-01-2026.
Read the following:-

1. From the Commissioner of Prohibition & Excise, Telangana, Hyderabad, Cr.No.308-1/ 2024/CPE/A1, dated.07-11-2025.
2. Government U.O.Note No:30113/Ex.I(1)/2024-6, dated:17-11-2025.
3. From the U.O.Note No:8456/Ser-D/A2/2025, G.A. (Ser-D) Department, dated:22.12.2025, along with Proceedings of the DPC Meeting held on 22.12.2025.

*****

ORDER:

Government hereby accept the recommendations of the Departmental Promotion Committee (DPC) meeting held on 22.12.2025 and approve the names of following individual for inclusion in the panel of Joint Commissioner fit for promotion to the post of Additional Commissioner of Prohibition & Excise for the panel year 2025-26:-

| Sl. No. | Name of the individual (Officer) (Sri/Smt.) |
|---|---|
| 1. | Sri Syed Yaseen Qureshi |
| 2. | R. Suresh (ST) |


2. The above recommendation is subject to directions/outcome of OAs/WPs/WAs/RPs/CAs/SLPs etc., if any, pending before the Tribunal/Courts etc.,


(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)


M. RAGHUNANDAN RAO
SECRETARY TO GOVERNMENT


To
The Commissioner of Prohibition & Excise, Telangana, Hyderabad.
The Accountant General (AG), Telangana, Hyderabad.
The Pay and Accounts Officer (PAO), Telangana, Hyderabad.
Copy to:
The General Administration (Ser.D) Department, 5th floor, Dr. Br. Ambedkar Secretariat, Telangana, Hyderabad.
The PS to Principal Secretary (MRK) to Hon'ble CM, Telangana, Hyderabad.
The PS to Secretary to Government, Revenue (CT & Excise) Department, Secretariat, Hyderabad.
SF/SC's.

// FORWARDED :: BY ORDER //









సంవత్సరాలుగా విపరీతమైన నిందలు వస్తున్నప్పటికిని రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వ శాఖకు లేని గౌరవప్రదమైన మర్యాదలు ఆబ్కారి శాఖకే దక్కడానికి గల ప్రధాన కారణం ఆబ్కారి శాఖ విపరీతమైన పైసా వసూళ్లకు పాల్పడుతున్నారని దాని కారణంగానే కావలసినంత గౌరవాలు దక్కుతున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.ఉద్యోగ ఆరంభంలో ఒక పెద్ద మనిషి షెడ్యూల్ కులాల రోస్టర్ లో 1977లో ఎస్సైగా విధుల్లో చేరి కాలక్రమేన ఎస్టీ జాబితా కాస్త ఓసిగా మారిపోయి పదవి విరమణ పొందేసరికి వెలమగా పెట్టుకొని 10 సంవత్సరాలు ఎక్సైజ్ శాఖను ఉగ్రూతలూగించాడని రాష్ట్ర ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నట్లు తెలిపారు.అతనే ప్రస్తుత అనధికార ఓఎస్డిగా రాజేశ్వరరావు పేరుతో చలామణి అవుతూ ఎక్సైజ్ శాఖలో జరిగిన బదిలీలలో పదోన్నతులలో క్రియాశీలక పాత్ర పోషించి గతంలో మాదిరిగానే తనకు అనుకూలమైన వర్గానికి ఎక్కువ మొత్తంలో పోస్టింగులు ఇప్పియడంలోను పదోన్నతులు కల్పించడంలో పరుపతితో కూడిన పలుకుబడిని ఉపయోగించాడని అందువల్లనే ఎక్సైజ్ శాఖలో నిజాయితీగా పోస్టింగులు పొందాల్సిన అధికారులు వాళ్ల సీనియారిటీని బట్టి వాళ్ళ సిన్సియార్టీని బట్టి సామాజిక న్యాయం పరంగా వాళ్ళ రోస్టర్ విధానాన్ని పట్టి దక్కాల్సిన పోస్టింగులు దక్కకపోవడంతో బిత్తరపోతున్నట్లు మానసిక వేదనను అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏ ప్రభుత్వ ఎక్ శాఖలో లేని విధంగా ఎక్సైజ్ శాఖ బదిలీలను ఎక్సైజ్ శాఖ పదోన్నతులను కల్పించడంలో అధికార దుర్వినియోగం జరిగిందని ఆబ్కారి వ్యవస్థలోని ఉద్యోగులు ఆందోళనలు చెందుతున్నట్లు తెలిపారు.ప్రస్తుతం జరిగిన బదిలీలలో డిప్యూటీ కమిషనర్ 14 మందికి గాను ఐదుగురిని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని సానుకూలమైన,అనుకూలమైన, పోస్టింగులలో పదోన్నతులు కల్పించి చక్రం తిప్పుకున్నారని విమర్శించారు.అసిస్టెంట్ కమిషనర్ హోదాలో 19 మందికి బదిలీలు కల్పించగా ప్రధాన పోస్టింగులన్నీ అనుకూల వర్గానికి కేటాయించబడే విధంగా తగిన విధంగా పైరవీలకు పెద్దపీట వేసినట్లుగా తెలుస్తుందని అధికారుల మధ్య జరుగుతున్న తీవ్ర సంభాషణలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున దుమారం లేపుతున్నాయని అన్నారు.డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ క్యాడర్లో 35 మందిని బదిలీలు చేయగా అందులో కూడా ప్రధాన సామాజిక వర్గానికి అనుకూలమైన అధికారులకు పెద్దపీట వేసి బదిలీలు కల్పించినట్లుగా అవకాశం లభించని అధికారుల గొంతు నొక్కుతూ అధికార పలుకుబడిని కొనసాగిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

**వసూళ్లదారులకే వత్తాసు..**

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎక్సైజ్ శాఖ బదిలీల్లో ఎక్కువ శాతం అధికారులు పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించుకున్న వాళ్లకే ప్రాధాన్యతను ఇచ్చినట్లుగా ఆయా పోస్టింగ్లలో పేర్కొన్న అధికారుల వివరాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు.ఎక్సైజ్ శాఖలో చిన్న స్థాయి అధికారులే కోట్ల రూపాయల ఆస్తులను సంపాదిస్తుండగా ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొందుకునే అధికారులు ఉన్నత స్థాయిలో ఉద్యోగాల్లో కొనసాగే అధికారులు ఎంత పెద్ద మొత్తంలో సంపాదిస్తారో లెక్కించడానికి వీలు లేకుండా పోతుందన్నారు.ప్రస్తుతం పదోన్నతులు పొందిన అధికారులతో పాటు స్థానచలణం పొందిన అధికారుల వివరాలతో పాటు వాళ్ల వ్యక్తిగత ఆస్తుల వివరాలు, బినామీ ఆస్తుల వివరాలను ఎక్సైజ్ శాఖ వెబ్సైట్లో పొందుపరుస్తూ ప్రజాక్షేత్రంలో ఉంచాల్సిన అవసరం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ పై ఉందని గుర్తుచేశారు.రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్ షాపు నుండి మొదలుకొని పెద్ద షాపుల వరకు మామూలు వసూళ్లకు పాల్పడుతున్నారని అదే పద్ధతిగా వసూళ్ల దందా రూపంలో ఎక్సైజ్ వ్యవస్థను అప్రతిష్టపాలు చేయడమే కాకుండా అధికార హోదాను అడ్డం పెట్టుకొని విపరీతమైన అడ్డగోలుగా సంపాదిస్తున్నట్లు రాష్ట్రంలోని ఎక్సైజ్ శాఖ ఆస్తుల గణాంకాలు తెలుపుతుండగా ప్రభుత్వంలోని ఒకరిద్దరూ పెద్దమనుషులు ఇలాంటి అధికారులచే పైసల వసూళ్లకు పాల్పడుతున్నట్లు రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.ప్రతి జిల్లాలో వసూళ్లకు పాల్పడుతున్న ఆధారాలు షాపులలోని యాజమాన్యాలు రికార్డులలో పొందుపరుస్తున్నారని ఎవరి మామూళ్లు వాళ్లకు ముడుతున్నట్లుగా తెలుస్తున్నప్పటికీ ప్రభుత్వం తరఫున చర్యలు చేపట్టే అవకాశాలు లేకపోవడంతో ఇతర ప్రభుత్వ అధికార శాఖల ద్వారా గాని ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుండడంతో ఎక్సైజ్ శాఖ అవినీతి కాస్త విపరీతంగా పెరిగిపోతున్నట్లుగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదే తరహాలో మిగతా శాఖల అధికారులపై విపరీతమైన ఏసీబీ దాడులు జరుగుతుండగా ఎక్సైజ్ శాఖలో పెద్ద తలకాయలపై దాడులు ఎందుకు జరగడం లేదంటూ రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వేలకోట్ల ఆస్తులను సునాయాసంగా సంపాదించుకునే మార్గంలో ఉన్నత ఉద్యోగాల్లో కొనసాగడం ధర్మంగా భావించినట్లయితే రాష్ట్ర ప్రజల ఆరోగ్యం ఏం కావాలని సూటిగా అడిగారు.రాష్ట్రవ్యాప్తంగా నకిలీ లిక్కర్ గోదాంల సంఖ్య పెరిగిపోతుండగా ప్రతి జిల్లాలో మండలాల వారిగా కల్తీ మందును తయారు చేస్తూ ప్రజల ప్రాణాలత చెలగాటలాడుతున్నట్లు వేల సంఖ్యలో వార్తలు వస్తున్నప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా రాత్రి వేళలో రహస్య వ్యాపారాన్ని నడిపిస్తూ కల్తి మందుతో కరకు నోట్లను సంపాదిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండగా ఆబ్కారి అధికారుల అక్రమ ఆస్తులపై రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సిట్టింగ్ జడ్జిలచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యాలను పాడుచేస్తూ ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెట్టడంలో ఆబ్కారి అధికారులు సంబరాలు పడుతున్నట్లు తెలుస్తుండగా ప్రజల ప్రాణాల కన్నా ప్రభుత్వ ఆదాయం విలువైనది కాదన్న సంగతిని ఎక్సైజ్ అధికారులు మర్చిపోతున్నట్లుగా గుర్తు చేశారు.ఎక్కువగా పైసల వసూళ్లకు పాల్పడే అధికారులకే పోస్టింగ్లలో గాని పదోన్నతుల్లో గాని పెద్ద పీట వేసినట్లు ఆబ్కారివ్యవస్థలోని మిగతా అధికారులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాలు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తపరుస్తున్నారని తెలిపారు.వేలకోట్ల ఆస్తులు సంపాదిస్తూ పదవి విరమణ పొందినాక కూడా ఎక్సైజ్ శాఖను వదిలిపెట్టకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడే అనధికార ఓఎస్డి రాజేశ్వరరావును తక్షణమే తొలగించి ఎక్సైజ్ శాఖ విలువలను కాపాడాలని గుర్తు చేశారు.నిజాయితీగా పనిచేస్తున్న అధికారులకు తక్షణమే పోస్టింగులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీని చాటుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడే ఆస్కారం ఉంటుందని తెలిపారు.ఉన్నత స్థాయి పోస్టింగులు ఏమోగానీ ప్రజల ప్రాణాలు ఇబ్బందికరంగా మారే ఆస్కారం ఉందని గుర్తిస్తూ ప్రస్తుతం జరిగిన బదిలీలను పునసమీక్షిస్తూ న్యాయబద్ధంగా బదిలీలు జరిగే విధంగా పదోన్నతులు కల్పించబడే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.కోట్ల రూపాయలు చెల్లిస్తూ పోస్టింగులు తెచ్చుకునే వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని ప్రస్తుతం జరిగిన బదిలీలలో పైసా వ్యాపారానికే పెద్ద పీట వేసినట్లుగా అధికారుల పోస్టింగ్ వివరాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి అన్నారు.గ్రామస్థాయి ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా తప్పుడు పద్ధతిలో పొందుకున్న పోస్టింగులను తక్షణమే రద్దు పరచాలని ప్రజా సంఘాల తరఫున డిమాండ్ చేశారు.

# భువనగిరి గడ్డపై తెలంగాణ రాజ్యాధికార సమరభేరి

**బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యమని తీన్మార్ మల్లన్న ప్రకటన**

**భూ సంస్కరణలు, రాజకీయ మార్పుపై కీలక వ్యాఖ్యలు**

**భువనగిరి, జూలై 5(జై భీమ్ న్యూస్ )**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రాజ్యాధికార సమరభేరి' బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఒగ్గుకథలు, జానపద ప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**బీసీలకు రాజకీయ ప్రాధాన్యంపై మల్లన్న దృష్టి**

సభలో పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల జనాభాకు అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ముఖ్యమంత్రి సహా కీలక పదవులు దక్కేలా రాజకీయ మార్పు తీసుకురావడమే తమ పార్టీ లక్ష్యమని తెలిపారు.

**భూ సంస్కరణలపై హామీ**

ల్యాండ్ సీలింగ్ చట్టంలో అవసరమైన సవరణలు



చేసి, ప్రభుత్వ భూములు మరియు చట్టపరంగా అందుబాటులోకి వచ్చే భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకుంటామని మల్లన్న పేర్కొన్నారు.

**'సర్జికల్ స్ట్రైక్--59' రాజకీయ కార్యక్రమం**

రాష్ట్రంలోని కొంతమంది ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని 'సర్జికల్ స్ట్రైక్--59' పేరుతో రాజకీయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని అన్నారు.

**పార్టీలో చేరికలు**

ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన డాక్టర్ భిక్షపతి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరగా, మాజీ



మావోయిస్టు నాయకుడు పిట్టల శంకర్ కూడా పార్టీలో చేరినట్లు ప్రకటించారు. వారికి పార్టీ కండువా కప్పి నాయకత్వం స్వాగతం పలికింది.

**ఉద్యమ నాయకులకు నివాళి**


బెల్లి లలిత, మారోజు వీరన్న, కోనపురి సాంబశివుడు, గద్దర్, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజి వంటి ఉద్యమ నాయకుల సేవలను సభలో స్మరించారు. వారి ఆశయాల సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతాం**

రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలను ఏకం చేసి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీర్చిదిద్దుతామని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది.

# కార్యకర్తలే పార్టీకి బలం నాచారం డివిజన్‌లో తొలి కార్యకర్తల సమావేశం





**హైదరాబాద్(నాచారం)**

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతలకంటి రాజు ఆధ్వర్యంలో నాచారం కూడలిలోని లక్ష్మీ కన్వెన్షన్‌లో కాంగ్రెస్ పార్టీ తొలి కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రతి ఓటరు కేంద్రం స్థాయిలో పార్టీని మరింత పటిష్ఠం చేయడం, ఓటరు జాబితా బాధ్యతలు నిర్వహించే ప్రతినిధుల కర్తవ్యాలు, రానున్న ఎన్నికలకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నూతలకంటి రాజు మాట్లాడుతూ, తనను డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ నాయకత్వానికి, తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నాచారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్తను కలుపుకొని అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. అనంతరం నూతన డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నూతలకంటి రాజును పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, జాతీయ విద్యార్థి సంఘం నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, ఓటరు జాబితా ప్రతినిధులు, ఓటరు కేంద్రాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సంపేట మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా నర్సంపేటలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ ౘ జూనియర్ కాలేజీని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆదివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాలు, హాస్టల్ నిర్వహణ, మౌలిక వసతులు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, పరిశుభ్రత, భోజన నాణ్యత తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. హాస్టల్‌లో వంట సామాగ్రి నిల్వలు సక్రమంగా ఉండేలా చూడడంతో పాటు వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా నిర్వహించాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థినుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రతి మూడు రోజులకు ఒక భాష చొప్పున తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలను వినియోగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. దీనివల్ల విద్యార్థినుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య, ఆహార నాణ్యత, పరిశుభ్రత, క్రమశిక్షణతో పాటు ఇతర సంక్షేమ అంశాల పర్యవేక్షణ కోసం ఐదు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కమిటీలో ఇద్దరు విద్యార్థినులను సభ్యులుగా చేర్చి, వారి భాగస్వామ్యంతో పర్యవేక్షణ జరిగేలా "పిల్లల కమిటీ"ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలతో ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. ఈ తనిఖీలో డీబీసీడీఓ పుష్పలతతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఇంటికి చేరుకుని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆదివారం వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, నర్సంపేట నియోజకవర్గాల బీఎల్‌వోలకు ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో, వరంగల్ తూర్పు నియోజకవర్గానికి ఐఎంఈ హాల్‌లో, నర్సంపేట నియోజకవర్గానికి బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటికే ప్రారంభమైందని, మిగిలిన ఫారాలను కూడా త్వరితగతిన ఇంటింటికి అందజేయాలని సూచించారు. ప్రతి ఓటరికి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందించి, అందులో ఒక ఫారాన్ని పూర్తి చేసి బీఎల్‌వోకు తిరిగి అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందిన వివరాలను ఎన్నికల సంఘం యాప్‌లో నమోదు చేసి ఓటరు జాబితాను నవీకరించనున్నట్లు చెప్పారు. కాలనీల్లోని విద్యావంతులు, యువత, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకరిస్తే ప్రక్రియ మరింత సులభంగా పూర్తవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే సమయంలో ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి వివరాలను పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం స్వీకరించి, అవసరమైన ధ్రువీకరణ అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అవసరమైన పత్రాల ధ్రువీకరణ, ఆన్‌లైన్ నమోదు విధానం, ఫీల్డ్ స్థాయిలో అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులకు వివరించారు. బీఎల్‌వోలు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి



**హన్మకొండ, 5 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

నగరంలోని 49వ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్, నాగేంద్ర నగర్, బాంబే కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో సమస్యల అధ్యయన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్న అనంతరం జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా పక్కా ఇళ్లలో నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో లేకపోవడం విచారకరమన్నారు. వర్షం కురిసిన ప్రతిసారి నగరంలోని మురుగు నీరు, వ్యర్థ పదార్థాలు స్థానికుల ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. దీంతో ప్రజలు దుర్వాసనతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. శాస్త్రీయ ప్రణాళిక లేకుండా చేపడుతున్న రోడ్ల నిర్మాణాల కారణంగా సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని అన్నారు. అంతేకాకుండా, ఇప్పటికీ అనేక కుటుంబాలకు రెగ్యులరైజేషన్, వ్యక్తిగత పట్టా ధ్రువపత్రాలు లేకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బందులు పడకుండా డ్రైనేజీ వ్యవస్థను శాశ్వతంగా అభివృద్ధి చేసి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు శాస్త్రీయ దృక్పథంతో ప్రాంతీయ సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యల అధ్యయన కార్యక్రమంలో నకరికంటి సుకర్ణ, పగిడే రాణి, యజ్ఞం స్రవంతి, సిరిమల్ల సుభద్ర, విజయ, రాజ్ కుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి



**హన్మకొండ, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

మాజీ సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మేకల రవి కుమార్తె వివాహ వేడుక ఆదివారం వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులోని వజ్ర గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక ఆత్మీయ వాతావరణంలో ఘనంగా సాగింది.

## భద్రకాళి ఆలయ ప్రధాన గేట్ ఎదుట ప్లాకార్డుతో వినూత్న నిరసన

**"దేవాలయంలో రాజకీయాలు కాదు.. ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి మాత్రమే ఉండాలి" అంటూ సందేశం**

**వరంగల్,5 జూలై 2026(జై భీమ్ న్యూస్)**




హనుమకొండలోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారి ఆలయ ప్రధాన గేట్ ఎదుట ఆదివారం ఓ వ్యక్తి వినూత్నంగా ప్లాకార్డుతో నిరసన వ్యక్తం చేశాడు. ఆలయ పవిత్రతను కాపాడాలని, దేవాలయ పరిసరాల్లో రాజకీయాలకు తావు లేకుండా చూడాలని కోరుతూ రోడ్డుపై కూర్చొని తన నిరసనను తెలియజేశాడు. ఆ వ్యక్తి చేతిలో ఉన్న ప్లాకార్డుపై "ఓ రాజకీయ నాయకుల్లారా! భద్రకాళి అమ్మవారి సన్నిధిలో రాజకీయాలు కాదు... ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి మాత్రమే ఉండాలి. దేవాలయ పవిత్రతను కాపాడుదాం. జై భద్రకాళి మాతా!" అని రాసి ఉండడం భక్తులు, స్థానికుల దృష్టిని ఆకర్షించింది. నిరసన చేపట్టిన వ్యక్తి మాట్లాడుతూ, దేవాలయాలు రాజకీయ వేదికలు కాకుండా భక్తి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీకలుగా ఉండాలని పేర్కొన్నట్లు తెలిసింది. ఆలయ పవిత్ర వాతావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిరసన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. సమాచారం అందుకున్న పోలీసులు పరిస్థితిని పరిశీలించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన గేట్ ఎదుట జరిగిన ఈ వినూత్న నిరసన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి... నీరు అందించి చూపిస్తాం: కేటీఆర్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు వెళుతున్న కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగింది. కాళేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించుకుని బీఆర్ఎస్ నేతలు పంప్‌హౌస్ వైపునకు దూసుకెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటోందని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతుంటే, ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం సహా ఏ రిజర్వాయర్‌లోనూ నీరు లేదని అన్నారు. దీంతో రైతులు విత్తనాలు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆ విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశారు. రైతులకు నీళ్లిస్తే యూరియా, మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే సీఎం కావాలనే నీటిని వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమను అడ్డుకోవడం ద్వారా తన అసమర్థతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించేందుకు కేటీఆర్ ఈ పర్యటన చేపట్టారు. సుమారు 40 కార్లతో కూడిన కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని చెప్పగా, కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

# పదవీ విరమణ సేవలకు ముగింపు కాదు..

### సమాజ సేవకు కొత్త అధ్యాయం: ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ, 5 జూలై 2026 (తెలంగాణ చరిత్ర)**

పదవీ విరమణ అనేది ఉద్యోగ సేవలకు ముగింపు మాత్రమేనని, కానీ సమాజ సేవకు కొత్త అధ్యాయానికి నాంది అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిల్పూర్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన జుబేదా హుస్సేన్ సన్మానార్థం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ఆత్మీయ సదస్సుకు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో విద్యా సేవలందించి, వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన జుబేదా హుస్సేన్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత కూడా సమాజానికి తమ అనుభవాన్ని పంచుకుంటూ ప్రజాసేవ కొనసాగించాలని సూచించిన ఆమె, ప్రతి ఒక్కరూ "పే బ్యాక్ టు సొసైటీ" అనే భావనతో సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. జుబేదా హుస్సేన్ కుటుంబ సభ్యులు తమకు అత్యంత ఆత్మీయులని తెలిపారు. జుబేదా హుస్సేన్ ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహిస్తూ మత సామరస్యాన్ని చాటుతున్నారని ఎంపీ ప్రశంసించారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించి శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజకీయ అంశాలపై స్పందించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బీజేపీ మత రాజకీయాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్, మైనార్టీ ఎంప్లాయిస్ నేషనల్ ప్రెసిడెంట్ ఫరూఖ్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటన వేళ బీఆర్ఎస్ నేతల అదుపులోకి పోలీసులు






**హన్మకొండ, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి (కేటీఆర్) కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులను వారి నివాసాల వద్ద నుంచి అదుపులోకి తీసుకుని మట్టెవాడ, హనుమకొండ, సుబేదారి, కాజీపేట పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు సమాచారం. కేటీఆర్ పర్యటన సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ అదుపులోకి తీసుకునే చర్యలు చేపట్టినట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, ప్రభుత్వం రాజకీయ కార్యక్రమాలను అడ్డుకునేందుకే తమ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకుందని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఈ పరిణామంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఫుడ్ అడల్టేషన్‌పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: హెచ్‌ఫాస్ట్ సీఐ రంజిత్ కుమార్ గౌడ్



**హైద్రాబాద్, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఆహార పదార్థాల్లో పెరుగుతున్న కల్తీని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని హెచ్‌ఫాస్ట్ సీఐ రంజిత్ కుమార్ గౌడ్ అన్నారు. వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జాతీయ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో హెచ్‌ఫాస్ట్ సీఐ రంజిత్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఫుడ్ అడల్ట్రేషన్, ఆహార భద్రత, వినియోగదారుల హక్కులపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా సీఐ రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కల్తీ ఆహార పదార్థాల వినియోగం ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో ప్రజలకు ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు, కల్తీ ఆహారాన్ని గుర్తించే పద్ధతులు, వినియోగదారుల చట్టబద్ధమైన హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చేపట్టే ప్రజా చైతన్య కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జాతీయ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫుడ్ అడల్ట్రేషన్ నిర్మూలనతో పాటు సురక్షిత ఆహార వినియోగంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవగాహన సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా. సోమ రామ్ మోహన్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలోని కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, గృహ తయారీ ఆహార ఉత్పత్తుల్లో నాసిరకం, నాణ్యతలేని పదార్థాలు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అక్రమాలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నేషనల్ అబ్జర్వర్ డా. మేరుగు రాధాకృష్ణ మాట్లాడుతూ, వినియోగదారులు అప్రమత్తంగా ఉండి నాణ్యమైన ఆహార పదార్థాలనే కొనుగోలు చేయాలని, కల్తీపై అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సౌత్ ఇండియా చైర్మన్ డా. నరేష్ మాట్లాడుతూ, ఫుడ్ అడల్ట్రేషన్ నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు. సమావేశం ముగింపులో ఫుడ్ సేఫ్టీ, వినియోగదారుల హక్కుల పరిరక్షణ, కల్తీ ఆహార నిర్మూలన కోసం సంయుక్త కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, వినియోగదారుల సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని సమావేశంలో నొక్కిచెప్పారు.

## హసన్‌పర్తిలో పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

### 19 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం



**హన్మకొండ, 5 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రేషన్ బియ్యంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. హసన్‌పర్తి ఆదర్శనగర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన 19 క్వింటాళ్ల పీడీఎస్ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం విలువ సుమారు రూ.57 వేల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. హసన్‌పర్తి మండల పరిధిలో కొందరు లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, అనంతరం అధిక ధరకు విక్రయిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. దాడుల సందర్భంగా నిందితుడిని అదుపులోకి తీసుకుని, తదుపరి విచారణ నిమిత్తం హసన్‌పర్తి పోలీసులకు అప్పగించారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ఎస్సై వీరస్వామితో పాటు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు. అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు, నిల్వ, అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై ఇలాంటి ప్రత్యేక దాడులు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి నిర్వహణ

### ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్, 5 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించి వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు ప్రజావాణి సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి సమస్యలకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణిలో సంబంధిత డివిజన్ స్థాయి అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఫిర్యాదులతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద విజ్ఞప్తి చేశారు.

# "ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి..

### ఎస్ఐఆర్‌పై బీఎల్ఏలకు డాక్టర్ శ్రీగోదా విష్ణు రెడ్డి దిశానిర్దేశం"





**హన్మకొండ , 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన కుమార్తె డాక్టర్ శ్రీమతి శ్రీగోదా విష్ణు రెడ్డి అన్నారు. అవగాహన సమావేశంలో 30, 48, 57, 58 డివిజన్ల బీఎల్ఏలు, డివిజన్ ఇన్‌చార్జీలు, అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమైన ఆమె ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ అమలుపై సవివరంగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాలను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితంగా పూర్తి చేయాలని, ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్తగా అర్హత పొందిన ఓటర్ల పేర్లు నమోదు చేయడం, అవసరమైన సవరణలు చేపట్టడం, ప్రతి అర్హుడైన ఓటరికి సహకారం అందించడం బీఎల్ఏల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేస్తూ ప్రతి ఓటరి హక్కును పరిరక్షించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా హక్కుల బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తా

**హనుమకొండ జిల్లా టీఎన్‌సీఆర్‌సీ మీడియా కోఆర్డినేటర్‌గా అనిల్ కాందారి**

**ప్రజల, వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం -- చట్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తాం**

**రైతులు, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం**

**హన్మకొండ, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

మీడియా హక్కుల బలోపేతంతో పాటు ప్రజల, వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని తెలంగాణ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ (టీఎన్‌సీఆర్‌సీ) హనుమకొండ జిల్లా మీడియా కో ఆర్డినేటర్‌గా నియమితులైన ప్రముఖ జర్నలిస్టు అనిల్ కాందారి తెలిపారు. కమిషన్ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, హనుమకొండ జిల్లా ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ ప్రతి సమస్యపై బాధ్యతాయుతంగా స్పందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మీడియా రంగం జర్నలిస్టుల జీవితంలో అత్యున్నతమైన ప్రస్థానమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కేవలం వార్తలను అందించే వ్యవస్థ మాత్రమే కాకుండా ప్రజల హక్కులకు రక్షణ కల్పించే శక్తివంతమైన వేదికగా నిలుస్తోందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అవినీతి, అక్రమాలు, వినియోగదారుల మోసాలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం మీడియా ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. టీఎన్‌సీఆర్‌సీ వినియోగదారుల హక్కులను కాపాడే సంస్థగా ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందని ఆయన అన్నారు. వినియోగదారుల హక్కులు కేవలం చట్ట పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతి పేద కుటుంబం వరకు చేరాలని, గ్రామీణ స్థాయిలోని ప్రజలు కూడా తమ హక్కులను తెలుసుకుని వినియోగించుకునే స్థాయికి తీసుకెళ్లేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కమిషన్ నియమాలు, వినియోగదారుల పరిరక్షణ చట్టాలు, ఫిర్యాదు చేసే విధానం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తామని చెప్పారు. ప్రజా వేధింపులకు గురవుతున్న వారికి టీఎన్‌సీఆర్‌సీ పరిరక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొంటూ, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలు లేదా ఇతర రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అన్యాయాలపై చట్టబద్ధంగా పోరాడేందుకు కమిషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.




హనుమకొండ జిల్లాలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతులు నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నాసిరకం పురుగుమందుల వల్ల నష్టపోకుండా అవగాహన కల్పించడంతో పాటు, అలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా అధికారులను కోరుతామని చెప్పారు. రైతుల సంక్షేమం, పంటలకు న్యాయమైన రక్షణ, వ్యవసాయ రంగంలో పారదర్శకత కోసం టీఎన్‌సీఆర్‌సీ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని వెల్లడించారు. కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు, కార్మిక హక్కుల ఉల్లంఘనలు, ప్రైవేటు రంగంలో జరుగుతున్న అన్యాయాలపై కార్మిక సంఘాలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యా సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ గ్రంథాలయాల అభివృద్ధి, గ్రామీణ వైద్య సేవల బలోపేతం, ప్రభుత్వ సేవల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు ప్రజలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి మోసాలను అరికట్టవచ్చని అన్నారు. హనుమకొండ జిల్లాలో అవినీతి, అక్రమాలు, ప్రజా వేధింపులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై నిష్పక్షపాతంగా స్పందిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. సభ్యుల సహకారంతో టీఎన్‌సీఆర్‌సీ జిల్లా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు సహా ప్రతి వర్గానికి కమిషన్ సేవలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. జర్నలిజంలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల కోసం చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించిన టీఎన్‌సీఆర్‌సీ రాష్ట్ర నాయకత్వానికి, జై భీమ్ సంస్థల అధినేత డాక్టర్ బరిగెల శివకు, కమిషన్ సభ్యులకు, సహచర జర్నలిస్టులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయకుండా, ప్రజల హక్కుల పరిరక్షణ, వినియోగదారుల సంక్షేమం, మీడియా హక్కుల బలోపేతం, సామాజిక న్యాయం సాధన కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేస్తానని అనిల్ కాందారి స్పష్టం చేశారు.

# సీకేఎం కళాశాలలో కొత్త ప్రిన్సిపాల్‌కు తొలి పరీక్ష..!


**పెండింగ్ ఆరోపణలపై ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య నిర్ణయం ఏమిటి..?**

**'రియల్ ' శ్రీనివాసు పై వస్తున్న అభియోగాలను నివృత్తి చేస్తాడా?**

**పెండింగ్ ఆరోపణలపై సిట్ విచారణ చేపడతారా?**

**కళాశాలలో పారదర్శక పరిపాలనకు శ్రీకారం చుడతారా?**

**విద్యార్థి సంఘాల దృష్టి కొత్త ప్రిన్సిపల్ పైన**




**వరంగల్, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని సీకేఎం డిగ్రీ, పీజీ కళాశాలలో కొత్త ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ జి. పోశయ్య బాధ్యతలు స్వీకరించడంతో కళాశాల వర్గాల్లో కొత్త ఆశలు నెలకొన్నాయి. గత కొంతకాలంగా కళాశాల పరిపాలన, ఉద్యోగ నియామకాలు, ఆర్థిక వ్యవహారాలు, అలాగే సూపరింటెండెంట్ పై వెలువడిన వివిధ ఆరోపణలపై కొత్త ప్రిన్సిపాల్ ఎలాంటి వైఖరి అవలంబిస్తారన్న అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గతంలో వెలుగులోకి వచ్చిన ఆరోపణలపై కళాశాల యాజమాన్యం నుంచి స్పష్టమైన వివరణ లేదా అధికారిక ప్రకటన రాకపోవడంతో విద్యార్థి సంఘాలు పలుమార్లు స్పందన కోరాయి. అయితే అప్పటి ప్రిన్సిపాల్ పదవీ విరమణ చేయడంతో ఆ పెండింగ్ అంశాలపై కొత్త ప్రిన్సిపాల్ చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఆసక్తిగా మారింది.

**పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తారా..?**

కొత్త ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కళాశాల పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందా? గత ఆరోపణలపై అంతర్గత విచారణకు ఆదేశిస్తారా? లేక అవి గత విషయాలుగా భావించి ముందుకు సాగుతారా? అనే ప్రశ్నలు విద్యార్థి సంఘాలు లేవనెత్తుతున్నాయి.

**సూపరింటెండెంట్‌పై వచ్చిన ఆరోపణలకు తెరపడుతుందా..?**

కళాశాల విధుల సమయంలో ఇతర వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు, పరిపాలనా నిర్ణయాల్లో అనుచిత ప్రభావం చూపుతున్నారనే ప్రచారం గతంలో వినిపించింది. ఈ ఆరోపణలు నిజమా? కాదా? అన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక స్పష్టత రాలేదని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త ప్రిన్సిపాల్ వాస్తవాలను వెలికితీసే దిశగా చర్యలు తీసుకుని అనుమానాలకు తెరదించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

**కొత్త ప్రిన్సిపాల్‌పై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నాలున్నాయా..?**

కళాశాల వర్గాల్లో మరో చర్చ కూడా జరుగుతోంది. పరిపాలనా వ్యవహారాల్లో కొందరు అధికారులు కొత్త ప్రిన్సిపాల్‌పై ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ఆధారాలు బయటకు రాలేదు. అందువల్ల ఈ ప్రచారాలకు చెక్ పెట్టాలంటే కళాశాల యాజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

**విద్యార్థి సంఘాల ప్రశ్నలు**

గతంలో వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతుందా? కళాశాల పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందా? పెండింగ్ ఫిర్యాదులను కొత్త ప్రిన్సిపాల్ పరిశీలిస్తారా? విద్యార్థులు, అధ్యాపకుల విశ్వాసాన్ని పెంచే చర్యలు తీసుకుంటారా? ఆరోపణలపై అధికారిక ప్రకటన విడుదల చేస్తారా?

**విద్యా సంస్థ ప్రతిష్ఠే ముఖ్యం**

వ్యక్తుల కంటే విద్యా సంస్థ ప్రతిష్ఠ, విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యమని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి. గత వివాదాలకు ముగింపు పలికి, పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పరిపాలనను నెలకొల్పితేనే సీకేఎం కళాశాలపై ఏర్పడిన అనుమానాలకు తెరపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అందరి చూపు కొత్త ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోశయ్యపై ఉంది. గత ఆరోపణలను సమగ్రంగా పరిశీలించి అవసరమైతే విచారణకు ఆదేశిస్తారా? లేక వాటిని పక్కనపెట్టి యథాతథంగా వ్యవహరిస్తారా? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది. కళాశాలలో పారదర్శక పరిపాలనకు శ్రీకారం చుడతారా, లేక పెండింగ్ ప్రశ్నలు మళ్లీ సమాధానం లేకుండానే మిగిలిపోతాయా అనేది వేచి చూడాల్సి ఉంది.

అతి త్వరలో సీకేఎం కళాశాలలో జరిగిన, జరుగుతున్న 'రియల్ ' సీను సిత్రాలు ప్రత్యేక కథనం....

## కాజీపేట రైల్వే స్టేషన్‌కు రైల్వే బోర్డు చైర్మన్ - సీఈఓ సతీష్ కుమార్ రాక.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు






**కాజీపేట, 5 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భారతీయ రైల్వే రైల్వే బోర్డు చైర్మన్ మరియు ముఖ్య కార్యనిర్వాహక అధికారి (చైర్మన్ అండ్ సీఈఓ) సతీష్ కుమార్ ఆదివారం కాజీపేట రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ 3వ ప్లాట్‌ఫారంపై విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. రైల్వే అధికారుల పర్యవేక్షణలో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చైర్మన్ పర్యటన నేపథ్యంలో స్టేషన్‌లోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, ప్లాట్‌ఫారాలు, వెయిటింగ్ హాళ్లు, ట్రాక్ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు ప్రయాణికుల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించారు. స్టేషన్‌లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు. ఈ బందోబస్తు విధుల్లో ఆర్‌పీఎఫ్ వరంగల్ ఇన్‌స్పెక్టర్, కాజీపేట సీనియర్ ఆర్‌పీఎఫ్ అధికారులు, బెల్లంపల్లి ఆర్‌పీఎఫ్ అధికారులు, రైల్వే పోలీసు సిబ్బంది, రైల్వే రక్షణ దళం సిబ్బంది, ఇతర రైల్వే అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించారు. పర్యటన ప్రశాంతంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ముగిసేలా ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. రైల్వే బోర్డు చైర్మన్ పర్యటన సందర్భంగా స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లు, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, రైల్వే నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులు సమీక్షించినట్లు సమాచారం. పర్యటన మొత్తం ప్రశాంత వాతావరణంలో కొనసాగగా, రైల్వే భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించారు.

## రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**హన్మకొండ, 5 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లను పరిశీలించేందుకు ఆదివారం విచ్చేసిన సతీష్ కుమార్ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కాజీపేట రైల్వే స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పూల మొక్కను అందజేసి జిల్లా యంత్రాంగం తరపున ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం కాజీపేట ప్రాంతంలో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి కార్యక్రమాలు, రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ల పురోగతి, భవిష్యత్తులో చేపట్టాల్సిన మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలు, రైల్వే ప్రాజెక్టుల అమలు వంటి అంశాలపై రైల్వే బోర్డు చైర్మన్‌తో సంక్షిప్తంగా చర్చించారు. కాజీపేట రైల్వే జంక్షన్‌కు దేశవ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఇక్కడ చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెరుగుదలకు దోహదపడతాయని ఈ సందర్భంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖకు చెందిన ఉన్నతాధికారులు, హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్‌తో పాటు జిల్లా, రైల్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో స్థానిక ఎన్నికలు వస్తున్నాయి...

**అన్ని చోట్లా గెలవాల్సిందే: కుప్పం నుంచి సీఎం చంద్రబాబు పిలుపు**

**కుప్పం, జై భీమ్ న్యూస్**

తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, మూడో రోజు పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా కార్యకర్తలు వ్యవహరించాల్సిన తీరుపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. పై స్థాయిలోనే కాకుండా క్షేత్ర స్థాయిలో కూడా పొలిటికల్ గవర్నెన్స్ ఉండాలని, అప్పుడే నిజమైన సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం కుప్పంలో పర్యటనలో భాగంగా రైతులు, పీ4 లబ్దిదారులు, అధికారులతో వరుస భేటీలు నిర్వహించిన అనంతరం, ఆయన నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డితో పాటు ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ యంత్రాంగం, ప్రభుత్వ అధికారులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను అధికారులకు వివరించి, ప్రజా సమస్యలను పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.